11న వికాస కార్యాలయంలో జాబ్ మేళా

ప్రజాశక్తి-కాకినాడ

వికాస కార్యాలయంలో ఈ నెల 11వ తేదీ సోమవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో టాటా ఎలక్ట్రానిక్స్, జిందాల్ ఎక్స్, వోల్టాస్ కంపెనీ, భారత్ ఫోర్జ్ కంపెనీ, నిట్ (ఐసిఐసిఐ బ్యాంక్), డెక్కన్ కెమికల్స్, డిక్సాన్ కంపెనీల్లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. డిడియుజికెవై స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పిస్తామని చెప్పారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమో, డిగ్రీ, బి.టెక్ ఉత్తీర్ణులైన 35 ఏళ్ల లోపు అభ్యర్థులు అర్హులన్నారు. ఈ నెల 11న కలెక్టరేట్ ప్రాంగణంలోని వికాస కార్యాలయం వద్ద ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్స్ జెరాక్స్‌తో హాజరు కావలన్నారు. మరిన్ని వివరాలకు 7799376333, www.vikasajobs.comలో సంప్రదించాలన్నారు.

తాగునీటికి ఈ ఏడాదీ కష్టాలేనా.?

- సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం
- అరకొర పంచాయతీ నిధులే గతి
- మరమ్మతుల్లో తాగునీటి పథకాలు
- నిధులు విడుదల చేయని ప్రభుత్వం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఈ ఏడాది వేసవిలో తాగునీటి సమస్యలు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. గోదావరి చెంతనే ఉన్నా జిల్లాలో మెట్ట, డెల్టా ప్రాంతాలు ఏటా వేసవి మాసాల్లో తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్నాయి. జల జీవన్ మిషన్ క్రింద చేపట్టిన పనులు నెలలు తరబడి పెండింగులోనే ఉన్నాయి. ప్రభుత్వం నుంచి నిధులు సక్రమంగా విడుదల కాకపోవడంతోనే ఈ పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో నీటి ఎద్దడిని అధిగమించేందుకు ఏటా అధికారులు ప్రణాళికలు రచిస్తున్నా ప్రజల వెతలు మాత్రం తీరడం లేదు. దీనిపై గతనెల 4న జరిగిన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జెడ్‌పి సమావేశంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ఇదే అంశాన్ని లేవనెత్తారు. అధికారులపై ప్రశ్నలు సంధించారు. మూడు జిల్లాల పరిధిలోని అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను మార్చి 31 నాటికి పూర్తిస్థాయిలో నింపేందుకు చర్యలు చేపడతామని, బోరు బావుల ముందస్తు ఫ్లషింగ్ నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. ఎద్దడి ఎదుర్కొంటున్న ఆవాసాలకు రవాణా ద్వారా నీటిని సరఫరా చేస్తామని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చెప్పుకొచ్చారు. కానీ క్షేత్ర స్థాయిలో అధికారుల సన్నద్ధత అంతగా కనిపించడం లేదు.

ట్యాంక్ నీటి కోసం ఎదురుచూస్తున్న మహిళలు (ఫైల్)

జిల్లాలో 21 సిపిడబ్ల్యుఎస్, 710 పిడబ్ల్యుఎస్, ఎంపిడబ్ల్యుఎస్ పథకాలు, 3, 415 చేతి పంపుల ద్వారా 667 ప్రాంతాలకు తాగునీటి సరఫరా చేస్తున్నారు. వీటిలో 54 ఆవాసాల్లో ప్రతి వేసవిలో తాగునీటి ఎద్దడి ఉంటుందని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్, మే నెలల్లో యాక్షన్ ప్లాన్‌ను అమలు చేస్తున్నారు. తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయనున్నారు. బోర్లు, చేతిపంపులు, పైపులైన్లకు మరమ్మతులు చేపట్టడానికి కేవలం రూ.14.68 లక్షలతో ప్రతిపాదించారు. ప్రధానంగా కాకినాడ రూరల్ తూరంగి, మహాలక్ష్మి నగర్, వాకలపూడి, తాళ్ళరేవు మండలం తదితర ప్రాంతాలకు రవాణా సౌకర్యం ద్వారా సరఫరా చేస్తారు. 50 బోర్ల మరమ్మతుల కోసం రూ.6.18 లక్షలు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపడానికి, ఇతర రిపేర్లుకు రూ.8.50 లక్షలతో ప్రతిపాదనలు పంపారు. వాస్తవానికి అనేక ప్రాంతాల్లో నేటికీ తాగునీటి ఇబ్బందులు తీవ్ర స్థాయిలో ఉన్నాయి. ఉదాహరణకు దాదాపు 35 వేల జనాభా ఉన్న తూరంగి పంచాయతీ పరిధిలో 8 అవాసాలున్నాయి. వీటిల్లో మహాలక్ష్మి నగర్ ముఖ్యమైంది. ఈ ప్రాంతంలో సుమారు 2 వేల మంది నివాసముంటున్నారు. అనేకేళ్లగా సురక్షిత తాగునీరు అందక ఇక్కడి స్థానికులు అనారోగ్యాలకు గురై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికీ ఇబ్బందులు అలానే ఉన్నాయి. ప్రతీ వేసవిలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నా సరిపోవడం లేదు. పిఠాపురం పురపాలక సంఘంలో అగ్రహారం, మోహన్ నగర్, కుమ్మరవీధి, మండలంలోని గోకివాడ, జములపల్లి, గండేపల్లి మండలం కె.గోపాలపురం, యల్లమిల్లి దళిత వాడలు ఏటా నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయి.

పిఠాపురం మోహన్ నగర్‌లో ట్యాంకర్ల ద్వారా నీటిని పట్టుకుంటున్న మహిళలు (ఫైల్)

పంచాయతీల్లో నిధుల కొరత

గ్రామ పంచాయతీల్లో నిధుల కొరత వేధిస్తోంది. 14, 15వ ఆర్థిక సంఘాల నిధులు కూడా పూర్తిస్థాయిలో లేకుండా పోయాయి. నాలుగేళ్లుగా పంచాయతీలకు విడుదల చేసిన 14, 15 ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర ప్రభుత్వ అవసరాలకు వాడేసుకొని పంచాయతీ ఖాతాలను ఖాళీ చేసింది. దీంతో కనీస సదుపాయాల కల్పనకు కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. డ్రైనేజీల్లో పూడిక పనులు, సిబ్బంది జీత భత్యాలు ఇచ్చుకోలేని పరిస్థితుల్లో పంచాయతీలు కొట్టుమిట్టాడుతున్నాయి. కనీసం వీధి కుళాయి మరమ్మతులకు సైతం సొమ్ములు లేక కష్టాలు పడుతున్న దుస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను విడుదల చేయకుండా అధికారులతో తక్కువ సొమ్ములతో అరకొర ప్రతిపాదనలు చేయిస్తున్నదని విమర్శలు వినిపిస్తున్నాయి. నిధుల తీవ్ర కొరత కారణంగానే పంచాయతీల్లో 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకోవాలని ఉచిత సలహా ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకొందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 14.68 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేసిన యంత్రాంగం త్రాగునీటి ఎద్దడి నివారణకు పంచాయతీలపై భారం నెట్టేసింది.

నేడు, రేపు ఆస్తి పన్నుల స్వీకరణ

ప్రజాశక్తి-కాకినాడ

పన్ను చెల్లింపుదారుల సౌకర్యార్థం సెలవు రోజులైనప్పటికీ ఈ నెల 9, 10 తేదీల్లో కూడా పన్నులు స్వీకరిస్తామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. సినిమా రోడ్డులోని పాత మున్సిపల్ కార్యాలయంతో పాటు, అన్ని సచివాలయాల్లో పన్నులు స్వీకరిసా_మన్నారు. అస్తి, ఖాళీ స్థలాల పన్నులకు సంబంధించి పాత బకాయిలపై వడ్డీ రాయితీ ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అందువల్ల పాత, ప్రస్తుత ఆర్థిక సంవత్సర పన్ను చెల్లింపుదారులు బకాయిలు ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలని, త్వరగా బకాయిలు చెల్లించాలని కమిషనర్ కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్యామ్‌సుందర్

వికలాంగుల సర్వే విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - సామర్లకోట

మండల స్థాయిలో ఈ నెల 14వ తేదీ వరకూ నిర్వహించే మానసిక వికలాంగుల సర్వేను విజయవంతం చేయాలని సామర్లకోట ఎంపిడిఒ ఎస్‌డి.శ్యాంసుందర్ పిలుపు ఇచ్చారు. గురువారం సాయంత్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ, వార్డు సచివాలయ పరిధిలోని వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, ఎంఆర్‌సి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి-2 పి.పుల్లయ్య అధ్యక్ష వహించారు. ఎంపిడిఒ శ్యాంసుందర్ మాట్లాడుతూ మానసిక వికలాంగులను గుర్తించే కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోందన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 14వ తేదీ వరకు ఆయా గ్రాయ వార్డు సచివాలయం పరిధిలోని వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, పార్ట్ టైం టీచర్లు, సిఆర్‌పిలు, వాలంటీర్లు, ఐఇడిఎస్ టీచర్లు సర్వే పూర్తి చేయాలనిన్నారు. మండల పరిధిలో 314 మంది మానసిక వికలాంగులు ప్రస్తుతం ఉన్నారని, వారికి ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు భవిత కేంద్రం ద్వారా విద్యను అందిస్తుందన్నారు. సర్వేలో నమోదు కాని సిడబ్ల్యుఎస్ఎన్ పిల్లలు ఉంటే వారిని సర్వేలో గుర్తించడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అందించడానికి అవకాశం కలుగుతుందన్నారు. ప్రతి వాలంటీర్ పరిధిలో 50 కుటుంబాలు ఉన్న కారణంగా ఇంకా ఎవరైనా వికలాంగుల ఈ సర్వేలు నమోదు కాకపోతే వెంటనే నమోదు చేయాలని ఆదేశించారు. ఎంఇఒ-2 పి.పుల్లయ్య మాట్లాడుతూ భవిత కేంద్రంలో నమోదు కాని పిల్లలను తప్పనిసరిగా ఈ సర్వేలో గుర్తించాలని అన్నారు 0 నుంచి 18 ఏళ్లలోపు పిల్లలను భవిత కేంద్రంలో కానీ, పాఠశాలలో గాని చేర్చాల్సి ఉందన్నారు. సచివాలయం పరిధిలోని వెల్ఫేర్ అసిస్టెంట్లు ఆధ్వర్యంలో ఈ సర్వే పారదర్శకంగా నిర్వహించి రిపోర్టులు మండల విద్యాశాఖ కార్యాలయానికి అందజేయాలని తెలిపారు. ఈ రిపోర్టులను ఈ నెల 15వ తేదీన జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డికర్రి హరి కృష్ణ సత్యా రెడ్డి, ఐడిఎస్ టీచర్ దుర్గాప్రసాద్, దిశ వన్ స్టాప్ అధికారి జమీమా, సచివాలయం పరిధిలోని వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, సిఆర్‌పిలు, భవిత కేంద్ర సిబ్బంది, పార్ట్ టైమ్ టీచర్లు పాల్గొన్నారు.

నెట్‌బాల్ టోర్నీలో ఆదిత్య విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ కళాశాలకు చెందిన విద్యార్థి ఎస్.రవికుమార్ నెట్‌బాల్ టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ టీమ్‌కు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డోలా సంజయ్ తెలిపారు. ఇటీవల ఏలూరు సర్ సిఆర్.రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో నిర్వహించిన జెఎన్‌టియుకె సెంట్రల్ జోన్ పరిధిలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చూపి ఎపంకైనట్టు తెలిపారు. ఈ నెల 12 నుంచి 15 వరకు శ్రీ సిద్ధార్థ హయ్యర్ ఎడ్యుకేషన్ కర్ణాటక యూనివర్సిటీలో నిర్వహించే ఆఆండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించినట్టు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆదిత్య విద్యార్థులు చదువులోనే కాక క్రీడల్లో కూడా ప్రతిభ చూపడం ఎంతో సంతోషదాయకం అన్నారు. మిగిలిన విద్యార్థులు కూడా చదువుతో పాటు ఆసక్తి గల క్రీడల్లో రాణించాలని సూచించారు. కళాశాల పరిపాలనాధికారి పి.వేణుగోపాల్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక దఢత్వానికి కాకుండా మానసిక దఢత్వానికి కూడా ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. విద్యార్థికి కళాశాల సిబ్బంది, ఇతర విద్యార్థులు అభినందనలు తెలిపారు. కళాశాల క్రీడా ఉపాధ్యాయుడు బెహర ఆదిత్య, గంగాధర్‌కు అభినందనలు తెలిపారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఆదిత్య సిబ్బంది

ఎంసి చైర్మన్ కుడుపూడికి 10న సత్కారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

ముమ్మిడివరం ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణను ఈ నెల 10న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సత్కరిస్తున్నట్లు విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు, ఎండిడబ్ల్యుఎ అధ్యక్షులు పెయ్యల రమేష్ తెలిపారు. సుంకరపాలెం వద్ద ఉన్న కాపు కళ్యాణ మండపంలో నిర్వహించే ఈ సన్మాన కార్యక్రమానికి అందరూ హాజరవ్వాలని కోరారు. ప్రజలకు, ప్రజా సంఘాలకు ఏ అవసరం వచ్చినా పెద్ద మనసుతో ఆదుకుంటున్న శివన్నారాయణను సత్కరించడం బాధ్యతగా భావించామన్నారు. కరోనా సమయంలో ఆయన చేసిన సహాయ సహకారాలు మరువలేనివని ఏడుకొండలు తెలిపారు. ఇప్పటికే ఈ కార్యక్రమం విజయవంతానికి మండలంలో గ్రామాలవారీ ప్రచారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే ఈ సన్మాన కార్యక్రమంలో మండలంలోని ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు, శివన్నారాయణ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కార్టూ'నిజం'

టిడ్కో ఇళ్లు వెంటనే అప్పగించాలి

ప్రజాశక్తి పెద్దాపురం

టిడ్కో గృహాలను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులను డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ అత్యవసర సమావేశంలో పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ ఎప్పుడో ఇల్లు పూర్తయినా ఈనాటికీ ప్లాట్లు అప్పగించకపోవడంతో లబ్ధిదారులు ఎన్నో అవస్థలు పడుతున్నారన్నారు. జనసేన కౌన్సిలర్ ఒబిలిశెట్టి నూకరత్నం మాట్లాడుతూ తన వార్డులో రోడ్లు డ్రైన్లు నిర్మాణాలకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. విజ్జపు రాజశేఖర్ మాట్లాడుతూ పందులు కుక్కలు పట్టణంలోని అన్ని వీధుల్లో యథేచ్ఛగా సంచరిస్తున్నాయన్నారు. వెంటనే వీటి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్ కనకాల మహాలక్ష్మి కౌన్సిలర్లు ఆరేళ్ల వీరరాఘవ, చలికి సత్యభాస్కరరావు, విడదాసరి రాజా, తాటికొండ వెంకటలక్ష్మి, ఆకుల కృష్ణ బాబూజీ, పలువురు కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు డిఇఇ ఆదినారాయణ రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ దావీదు రాజు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

జిల్లావ్యాప్తంగా శుక్రవారం మహిళా దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా మాజీ మేయర్, టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షురాలు సుంకర పావని ఆధ్వర్యంలో మహిళా కార్యకర్తలను సన్మానించారు. అనంతరం వారికి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుంకర పావని మాట్లాడుతూ మహిళా సాధికారత దిశగా తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముందడుగు వేసి కలలకు రెక్కలు అనే పేరుతో సరికొత్త పథకం తీసుకు వచ్చారన్నారు. ఇంటర్ పూర్తి చేసిన మహిళలు ఈ పథకం క్రింద దరఖాస్తు చేసుకోవటానికి అర్హులన్నారు. నమోదు చేసుకున్న మహిళలు తీసుకొనే బ్యాంకు లోన్ ‍ప తెలుగుదేశం-జనసేన ఉమ్మడి ప్రభుత్వం హామీ ఇస్తుందని, వడ్డీ కూడా ఉమ్మడి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా కార్యదర్శి గుత్తుల సూర్యావతి, జిల్లా కార్యదర్శి బొందల రామ లక్ష్మి, బొందల లోకేశ్వరి, చెల్లా పార్వతి, సత్య, మహిళలు పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో దినోత్సవంలో పాల్గొన్న టిడిపి ఇన్‌ఛార్జి సత్యప్రభ

సామర్లకోట స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామిక వేత్తలని ప్రతి మహిళా ఆ దిశగా అభివద్ధి చెందాలని డిఆర్డిఎ పీడీ శ్రీ రమణి అన్నారు. జిల్లా మహిళా సాధికార సంస్థలో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. పీడీ శ్రీరమణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఉభయ తూర్పు గోదావరి జిల్లా లోని స్వయం సహాయక సంఘాలు అవలంబిస్తున్న స్వయం సమద్ధి కార్యక్రమాలు దేశంలోనే ఆదర్శం అన్నారు. తన ఆధ్వర్యంలో గత మూడేళ్లుగా మహిళా దినోత్సవాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన కమ్యూనిటీ, సిబ్బంది అయిన మహిళలను అభినందిస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది కమ్యూనిటీ నుంచి అంచెలంచెలుగా ఎదిగిన విజయ గాథలున్న మహిళలకు అభినందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. జిల్లాలోని సిబ్బంది, కమ్యూనిటీ మహిళలకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. పలువురు మహిళా ప్రతినిధులకు సత్కార కార్యక్రమాలు చేపట్టి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉభయ తూర్పు గోదావరి జిల్లాల సమాఖ్యల నాయకులు, డిఆర్‌డిఎ సిబ్బంది, డిపిఎంలు టి.బాబూరావు, విబిఆర్ రాయ్, వెంకటరావు, 20 మండలాల ఎపిఎంలు పాల్గొన్నారు.

సామర్లకోటలో మాట్లాడుతున్న పీడీ శ్రీరమణి

కాకినాడలో చీరలు పంపిణీ చేస్తున్న సుంకర పావని

రాక్‌లో మహిళా దినోత్సవం

రాక్ సిరామిక్స్ కంపెనీలో మహిలా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళా ఉద్యోగులు అందరిని సత్కరించారు. మహిళలు అందరూ ఆరోగ్యం గా ఉంటే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుంది అని సంస్థ వైస్ ప్రెసిడెంట్ కల్లోల్ కుమార్ ఘోష్ అన్నారు. మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ నవీన్ ఆరోగ్య చిట్కాలు, వడదెబ్బ, సిపిఆర్ టెక్నిక్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కల్లోల్ కుమార్ ఘోష్, హెడ్ హెచ్ఆర్ అండ్ అడ్మిన్ టి.నీరజ్‌కుమార్, సేఫ్టీ మేనేజర్ బాలాజీ, పబ్లిక్ రిలేషన్స్ మేనేజర్ విజిఎస్.కుమార్ పాల్గొన్నారు. రైల్వే స్టేషన్ ఆవరణలో రైల్వే స్టేషన్ మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రైల్వే స్టేషన్‌లో మహిళా సిబ్బందిని మేనేజర్ రమేష్, ఆర్‌పిఎఫ్ ఎస్ఐ రామకష్ణ ఆధ్వర్యంలో సత్కరించి అభినందించారు.

ఏలేశ్వరం మహిళా సాధికారత టిడిపి జనసేన ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని టిడిపి ప్రత్తిపాడు ఇన్‌ఛార్జి వరుపుల సత్యప్రభ అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏలేశ్వరం ఆరో వార్డులో వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యప్రభ విలేకరులతో మాట్లాడుతూ టిడిపి జనసేన మేనిఫెస్టోలో నూతనంగా ప్రవేశపెట్టిన పథకంతో మహిళ బ్యాంకు రుణం పొంది దేశంలో ఎక్కడైనా చదువుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపికి చెందిన మహిళలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కరప అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలకు సమాన హక్కులు కల్పించినప్పుడే మహిళ సాధికారత సాధ్యమవుతుందని జనసేన మండల అధ్యక్షుడు బండారు మురళిఅన్నారు. మహిళా సాధికారితే లక్ష్యంగా టిడిపి, జనసేన పార్టీలు పని చేస్తాయని ఆయన తెలిపారు. పెనుగుదురులో రెడ్డిపల్లి భాస్కర్ ఇంటి వద్ద మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పెద్దాపురప్పాడు, గురజానపల్లి, సిరిపురం ఎంపిటిసిలు పబ్బినీడి పద్మావతి, యండమూరి వీరవేణి, కె.ధనలక్ష్మి కేకును కోసి మహిళా నేతలకు పంపిణీ చేశారు. గంటా నానిబాబు, తుమ్మల సత్యనారాయణ, యాళ్ల హరినాథ్, పుష్పలత, బోగిరెడ్డి కొండబాబు, గంగాధర్, ముద్రగడ రమేష్, మెండు గోవిందు, ముత్యాలరావు పాల్గొన్నారు.

అల్లిపూడిలో 'మీ ఇంటికి మీ దివ్య'

ప్రజాశక్తి-కోటనందూరు

టిడిపి తుని నియోజకవర్గ అభ్యర్థి యనమల దివ్య అల్లిపూడి గ్రామంలో అంకమ్మ రెడ్డి బుల్లిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను పత్రాలను ప్రజలకు వివరించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామాన్ని అన్ని విధాలా అభివద్ధి పరుస్తానని తాండవ రిజర్వాయర్‌ను అభివృద్ధి చేసి పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తానని, వీధి రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ నాయకులు సోడిశెట్టి గణేష్, టిడిపి నాయకులు అంకమరెడ్డి గోపి, రుత్తల శ్రీనివాస్, కొండబాబు, నెమ్మది సత్యనారాయణ, యనమల శివరామకృష్ణ, గాడి రాజబాబు, అంకమ్మ రెడ్డి రమేష్, వెలగా వెంకటకృష్ణారావు, దంతులూరి చిరంజీవ రాజు, షేక్ నవాజ్ జానీ పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న యనమల దివ్య

ఎలక్ట్రిక్ వాహనాలతో కాలుష్యం దూరం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ఎలక్ట్రిక్ వాహనాల వాడకం ద్వారా కాలుష్యం తగ్గుతుందని ఓలా ఎస్1 పోర్ట్‌ఫోలియో కాకినాడ సర్పవరం డీలర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓలా ఎలక్ట్రిక్ తన ఎస్1 స్కూటర్ పోర్ట్‌ఫోలియోపై మార్చి నెలలో రూ.25 వేలు వరకు తగ్గింపును ప్రకటించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని వేగవంతం చేయడానికి ఈ తగ్గింపు ఇస్తోందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

సిఎం లేఖా కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా వివిధ వర్గాల ప్రజలకు లభించిన లబ్ధి వంటి అంశాలతో కూడిన సిఎం జగన్మోహన్ రెడ్డి లేఖా కరపత్రాలను శుక్రవారం స్థానిక 6, 7 వార్డుల్లో వైసిపి వార్డు కమిటీల ఆధ్వర్యంలో ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు విజ్జపు రాజశేఖర్, కాపుగంటి సౌందర్య లక్ష్మి, వైసిపి పట్టణ అధ్యక్షులు కాపుగంటి కామేశ్వరరావు, జెసిఎస్ కన్వీనర్ చింతా శ్రీనివాస రావు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-గండేపల్లి

సవరపు ప్రకాష్

మండలం ఎన్‌టి.రాజాపురం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎఎస్‌ఐ బివివి.చంద్రశేఖర్ తెలిపారు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు, ఎన్‌టి.రాజాపురం గ్రామానికి చెందిన సవరపు ప్రకాష్ గత నెల 28న భార్యతో గొడవపడి తన ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. వారి కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల దగ్గరికి వెళ్లి వెతికినా కనిపించలేదు. దీంతో తల్లి సవరపు మరియమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్లు చంద్రశేఖర్ తెలిపారు. ప్రకాష్ ఆచూకీ తెలిసినా వారు 9440904841 నెంబరుకు సమాచారం ఇవ్వాలని ఎఎస్‌ఐ చంద్రశేఖర్ తెలిపారు.

పిడిఎస్ బియ్యం రవాణా చేస్తూ బోల్తా పడిన వ్యాన్

రోడ్డు ప్రమాదంతో..
పిడిఎస్ రైస్ రవాణా వెలుగులోకి

ప్రజాశక్తి గండేపల్లి

ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల బియ్యం దొడ్డి దారిన తరలిస్తున్న నేరగాళ్ల వైనం బయట పడింది. గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామ శివారు వీరమ్మ పేరంటాల అమ్మవారి గుడి వద్ద పిడిఎస్ రైస్‌తో వెళ్తున్న వ్యాను ప్రమాదానికి గురి అయింది. విజయవాడ నుండి పిఠాపురం మండలం బి.ప్రత్తిపాడు వెళుతున్న వ్యాన్‌లో మూడు టన్నుల పిడిఎస్ రైస్ అక్రమంగా తరలిస్తున్న విషయం వెలుగు చూసింది. వ్యాను జాతీయ రహదారిపై వెళుతుండగా, అదుపుతప్పి డివైడర్ ఢీ కొట్టి రోడ్డుకు అవతల వైపు వెళుతున్న వ్యాన్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో వ్యాన్‌లో ఉన్న నలుగురు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డిఎస్ఒ ఎంవి.ప్రసాద్ మాట్లాడుతూ విజయవాడ నుంచి అక్రమంగా పిడిఎస్ రైస్‌ను పిఠాపురం మండలం భోగాపురం గ్రామానికి చెందిన వెలుగు వాసు అనే వ్యక్తి ఎటువంటి ఉత్తర్వులు లేకుండా విజయవాడలో సర్వో ఆగ్రో కంపెనీ నుంచి తరలిస్తున్నట్టు గుర్తించారు. రైస్ విలువ రూ.4.5 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ పిడిఎస్ రైస్‌ను మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకుని, జగ్గంపేట మండలం మర్రిపాకలోని స్టాక్ పాయింట్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిఐ నాగరాజు, ఎంఎస్ఒ కృష్ణ, విఆర్ఒ దుర్గ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయంగా కాలిబాట వంతెన

పట్టించుకోని పాలకులు, అధికారులు

ప్రజాశక్తి-మండపేట

నిత్యం రద్దీగా ఉండే తాపేశ్వరం - పాలతోడు కాలిబాట వంతెన ప్రమాదాలకు నిలయంగా మారింది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రయాణికులు, స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా తాపేశ్వరం నుంచి పాలతోడు వెళ్ళేందుకు ఇప్పనపాడు మెయిన్‌రోడ్డు మీదుగా వెళ్లడానికి ఒక మార్గం ఉండగా మరొకటి తాపేశ్వరం నుంచి వెలగతోడు మీదుగా వెనుకకు పాలతోడు రావల్సింది. అయితే తాపేశ్వరం-పాలతోడు రెండు గ్రామాల మధ్య ఉన్న పెద్ద మురుగు కాలువకు అప్పటి రాజ్యసభ సభ్యురాలు జయప్రద హయంలో ఎంపి నిధులతో రైతులు, కూలీలకు సౌకర్యంగా కాలిబాట వంతెనను నిర్మించారు. ఆవంతెనే ఇక్కడి ప్రజలకు, విద్యార్థులు ప్రధాన మార్గం అయ్యింది.

మెయిన్‌రోడ్డులలో ప్రయాణం దుమ్ము, ధూళి కావడంతోపాటు మరో ఐదు కిలోమీటర్లు అధికం కానున్న నేపథ్యంలో పచ్చని పంట పొలాల మధ్య ఉన్న ఈ కాలిబాట వంతెన మీదుగా పాలతోడు, పాలతోడు పాకలు, వెలగతోడు, మెర్నిపాడు మీదుగా రాజమహేంద్రవరానికి ప్రజలు వెళుతుంటారు. తాపేశ్వరంలోని ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పాలతోడు గ్రామానికి చెందిన సుమారు 20 మంది విద్యార్థులు వెళ్లి వస్తుంటారు. గత నెలల క్రితం పాలతోడు గ్రామ సర్పంచ్ పిల్లా వెంకటలక్ష్మీ అరవరాజు సొంత నిధులు సుమారుగా రూ.30వేలతో వంతెనకు మర్మమ్మతులు

శిధిలావస్థలో ఉన్న వంతెన

చేపట్టారు. అయితే ప్రస్తుతం మధ్యలో రెయిలింగ్ విరిగిపోతుండటంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అయితే వర్షకాలంలో పరిస్థితి మరింత భయంగా భయంగా ఉంటుందని పలువురు చెబుతున్నారు. ఎటువంటి ప్రమాదాలు సంభవించముందే చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

బూత్ స్థాయి నుంచి వైసిపి బలోపేతం

ప్రజాశక్తి-జగ్గంపేట

బూత్ స్థాయి నుంచి వైసిపిని బలోపేతం చేయాలని, పార్టీ అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులు తోట నరసింహం, చలమలశెట్టి సునీల్ గెలుపుకు కార్యకర్తలు సైనికులుగా చేయాలని పార్టీ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురామ్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభ్యర్థుల గెలుపునకు కృషి చేసి మరొకసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలన్నారు. పేదలకు మేలు జరిగేలా చూడాలన్నారు. ఎంపిటిసిలు చెరుకూరి జయరాజు, గొల్లపల్లి శ్రీను, ఆకుల శ్రీధర్ మాట్లాడుతూ జగ్గంపేట వైసిపి కంచుకోట అని, అభ్యర్థి తోట నరసింహంను గెలిపించి హ్యాట్రిక్ సాధిస్తామన్నారు. ఎవరు ఎన్ని రకాల కుట్రలు చేసినా తోట నరసింహం గెలుపు ఎవరూ ఆపలేరన్నారు. మండల సేవాదళ్ కన్వీనర్ కిలపర్తి వీరబాబు మాట్లాడుతూ మంత్రిగా, పార్లమెంట్ సభ్యునిగా పని చేసిన అనుభవం గల నరసింహంను గెలిపిస్తే నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుంది అన్నారు. టౌన్ ప్రెసిడెంట్ కాపవరపు ప్రసాద్, సచివాలయ కన్వీనర్ రెడ్డి భానుప్రతాప్, నీలపల్లి అప్పారావు, కోరాడ సుబ్బారావు, పచ్చిపులుసు వీరబాబు, బంటు బుజ్జిబాబు, దత్తి శ్రీనివాసు, సాకా రాజ్‌కుమార్, వేమగిరి రవి, మేడిశెట్టి బాలకృష్ణ, పైలా చైతన్య, కొల్లు యేసు, ఈగల శివ కాటన్, నక్కా వీరబ్రహ్మం, ఇసరపు లోవ, గొల్లపల్లి ప్రసాద్, ముక్కా నాగు, లావేటి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యాన 'కలలకు రెక్కలు'

ప్రజాశకి-సామర్లకోట

మహిళా సాధికారత దిశగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కలలకు రెక్కలు' అనే పేరుతో సరికొత్త పథకాన్ని మహిళల కోసం తీసుకొచ్చారనీ పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప వెల్లడించారు. శుక్రవారం అచ్చంపేటలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఏ ఆడబిడ్డా చదువుకు సంబంధించి డబ్బుల కొరతతో ఇంటికి పరిమితం కాకూడదనే ఆలోచనతో నూతన పథకాన్ని ప్రవేశపెట్టినట్టు చెప్పారు. మహిళలకు వృత్తిపరమైన విద్యకు మార్గాలను అందించడంతో పాటు వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం అన్నారు. ఇంటర్మీడియట్ విజయవంతంగా పూర్తి చేసిన మహిళలు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని చెప్పారు. ఈ పథకం కింద నమోదు చేసుకున్న మహిళలు తీసుకునే బ్యాంక్ లోన్‌కు తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వం బాధ్యత వహిస్తుంది. ఈ పథకం కింద కోర్సుల కోసం మహిళలు తీసుకునే మొత్తం రుణానికి సంబంధించిన వడ్డీని కూడా టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా ఏ తెలుగింటి ఆడబిడ్డ కూడా నిధుల కొరత కారణంగా తమ కలలతో రాజీ పడాల్సిన అవసరం లేదు. ఈ పథకం కింద అర్హత ఉన్న మహిళలందరూ దేశంలో ఎక్కడైనా తమకు నచ్చిన ప్రొఫెషనల్ కోర్సులను అభ్యసించవచ్చన్నారు.

వైసిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి- పెద్దాపురం

స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక 19 వార్డు గౌరీ కోనేరు కాలనీలో పలువురు వైసిపిలో చేరారు. కాలనీకి చెందిన పేకేటి సతీష్, అరిగెల కృష్ణ, పులపర్తి బాలాజీ, సింధూరి వీరబాబు, తూతిక సంతోష్, తూరంగి సుబ్బారావు, కట్టమూరు నిత్యానంద స్వామి, దార్ల విశ్వనాధాచార్యులు, రొంగల నూకరాజు, సప్పవరపు సత్యనారాయణ, అడపా మహేష్, కోరెడ్డి శ్రీనివాస్ పార్టీలో చేరారు. వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సాయి ప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్లు కట్టా రాజబాబు, తులికి సత్య భాస్కరరావు, ఆగ్రో డైరెక్టర్ సయ్యద్ జానీ, తాడి రాజశేఖర్, రాఘవ, దేవరకొండ సూర్యనారాయణ, దాకమూరి రమేష్, తూతిక సత్యనారాయణ, కొండక సత్యనారాయణ, చింతా శ్రీనివాసరావు, మమ్మున ప్రకాష్, వీరేశ్వరపు ఏసుబాబు పాల్గొన్నారు.

పెద్దాపురంలో వైసిపిలో చేరిన నాయకులు

జనంతో పోటెత్తిన శైవ క్షేత్రాలు

జిల్లాలోని శైవ క్షేత్రాలు శివరాత్రి సందర్భంగా యాత్రికులతో పోటెత్తాయి.

ప్రజాశక్తి - యంత్రాంగం

సామర్లకోట శ్రీకుమార రామ భీమేశ్వరాలయం యాత్రికుల తాకిడితో మార్మోగింది. శుక్రవారం లక్ష మంది పైగా తరలి రాగా ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. మహా శివరాత్రి సందర్భంగా వేకువజాము ఒంటి గంటకు అభిషేక పూజలను నిర్వహించారు. అప్పటికే క్యూలైన్లలో వేచి ఉన్న యాత్రికులు శివుని ధర్మించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పుష్కరిణిలోనూ, ఆలయ ముఖద్వారమైన ఆర్చి వద్ద గల పవిత్ర గోదావరి కాలువలో, దేవాదాయ శాఖ ఏర్పాటు చేసిన జల్లు స్నానఘట్టం వద్ద అధిక సంఖ్యలో స్నానాలాచరించారు. ఆలయానికి చేరుకునేందుకు శాశ్వత వంతెనతో పాటు ఇనుప కాలిబాట వంతెనను ఏర్పాటు చేయగా రెండు వంతెనలను, మాండవ్య నారాయణ స్వామి ఆలయం వద్ద గల వంతెనను రాక పోకలకు ఉపయోగించు కున్నారు. ఆలయం వద్ద భక్తుల భద్రత, ట్రాఫిక్ ఏర్పాట్లను పెద్దాపురం డిఎస్‌పి లతా కుమారి, సామర్లకోట సిఐ సురేష్ ఆధ్వర్యంలో సిబ్బంది పర్యవేక్షించారు.

ప్రముఖుల పూజలు

భీమేశ్వరాలయంలో పలువురు ప్రముఖులు పుజలు చేపట్టారు. పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, వైసిపి పెద్దాపురం ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు, రాష్ట్ర కార్మిక శాఖ నాయకులు దవులూరి సుబ్బారావు, పెద్దాపురం ఆర్‌డిఒ జె.సీతారామారావు, పలువురు జడ్జిలు ఇతర ప్రముఖులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ నంది మండపంలో ఆశీర్వ దించారు.

యాత్రికుల సేవలో స్వచ్ఛంద సంస్థలు

భీమేశ్వర స్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి సంద ర్భంగా శుక్రవారం వివిధ స్వచ్ఛంద సంస్థలు భక్తులకు విశేష సేవలు అందించారు. తెల్లవారు జాము నుంచే యాత్రికులు వేలాదిగా ఆలయానికి తరలి వచ్చారు. యాత్రికులు, చిన్న పిల్లలకు లయన్స్ క్లబ్, ఉప్పు వారి సత్రం, కొండపల్లి కృష్ణమూర్తి బ్రదర్స్, ఫ్రెండ్స్ ఫరెవర్, ఎస్‌బిఐ ఆధ్వర్యంలో పాలు, రొట్టెలు, మజ్జిగ, పులిహోర, అల్పాహారం, తాగునీరు, భోజనాలు అందజేశారు. ఇంకా మదుగులమ్మ ఆలయం ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం అందజేశారు. పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్‌లో యార్లగడ్డ వెంకట సుబ్బారావు మెమోరియల్ ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర పంపిణీ చేశారు.

రౌతులపూడి మండలంలోని శృంగవరంలో ఉన్న నందనవనంలో మహాశివరాత్రి సందర్భంగా యాత్రికులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున హాజరయ్యారు యాత్రికులకు నందనవనం కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహించారు. వందలాది మంది యాత్రికులు అన్నదానంలో పాల్గొన్నారు. గంగవరంలో భీమేశ్వరుని ఆలయానికి యాత్రికులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

తాళ్లరేవు శివనామస్మరణతో మండలంలోని శివాలయాలు మార్మోగాయి. పలు ఆలయాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు యాత్రికులు కిటకిటలాడారు.

పిఠాపురం దక్షిణ కాశీగా వీరాజిల్లుతున్న పిఠాపురం పాదగయ క్షేత్రానికి యాత్రికులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచి పాదగయ పుష్కరిణిలో స్థానాలు చేసిన అనంతరం కుక్కుటేశ్వర స్వామివారిని రాజరాజేశ్వరి అమ్మవారిని, పురుహూతికా అమ్మవారిని, దత్తాత్రేయ స్వామిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో వచ్చిన యాత్రికులకు సౌకర్యాలు కల్పించడంలో దేవాదాయ శాఖ అధికారులు విఫలమయ్యారు. దేవస్థానం వెనుకవైపున ఉన్న గేటు తాళాలు వేసి అధికారుల వద్దే ఉంచుకోవడంతో దేవస్థానం లోపలికి వచ్చే వివిధ శాఖ ఉన్నతాధికారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వైద్య శిబిరం నిర్వహణకు వచ్చిన వైద్యులను కూడా లోపలికి అనుమతించకపోవడంతో వారు వెనుదిరిగారు. ఏర్పాట్ల నిర్వహణలో అధికారుల వైఫల్యంపై ఆలయ కమిటీ మాజీ చైర్మన్ టి.వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ బాలిపల్లి రాంబాబు, శ్రీపాద శ్రీవల్లభ మహా సంస్థానం చైర్మన్ ఆర్.జనార్దన్ రావులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఎల్ఎ దొరబాబు సమక్షంలో ఇఒ పి.నారాయణమూర్తిని నిలదీశారు.

పుతాపురం పాదగయలో యాత్రికుల సందోహం

కరప శివాలయాల్లో యాత్రికులు పోటెత్తారు. కరప రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఇఒ తిరుమల రవితేజ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఉప్పలంకలోని చొల్లంగి శివాలయంలో సముద్ర స్నానాలు చేశారు. కూరాడ, వేళంగి, నడకుదురు, అరట్లకట్ట గ్రామాల్లో శివరాత్రి పర్వదినం ఘనంగా నిర్వహించారు.

రామచంద్రపురం శివరాత్రిని పురస్కరించుకుని కోటిపల్లి ఛాయా సోమేశ్వర స్వామి ఆలయం, ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయాలు యాత్రికులతో కిక్కిరిశాయి. మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, వైసిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్, రామచంద్రపురం ఆర్‌డిఒ సుధా సాగర్ పూజకార్యక్రమాల్లో పాల్గొన్నారు. డిఎస్‌పి బి.రామకృష్ణ ఆధ్వర్యంలో శాంతి భద్రతలు పర్యవేక్షించారు. ద్రాక్షారామంలో ఆలయ ఇఒ పి.తారకేశ్వరరావు, కోటిపల్లిలో ఆలయ ఇఒ శ్రీదేవి శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పర్య వేక్షించారు. **కపిలేశ్వరపురం** మండలంలో పలు గ్రామాల్లో ప్రధాన శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. **కొత్తపేట** మండలంలోగల శైవక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. అధిక సంఖ్యలో యాత్రికులు ఆలయాలకు వెళ్లారు. **మామిడికుదురు** శివరాత్రి సంద్రర్భం గా పలు గ్రామాలలో శివరాత్రి ఉత్సవాలు భారీ సెట్టింగులతో నిర్వహించారు. **ఆలమూరు** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. **కాట్రేనికోన** కుండలేశ్వరం పార్వతి కుండలేశ్వర స్వామిని మంత్రి పినిపే విశ్వరూప్ శుక్రవారం దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా, ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ కుటుంబ సమేతంగా, మాజీ ఎంఎల్ఎ దాట్ల బుచ్చిబాబు తదితరులు మగసాని తిప్ప కాలభైరవ స్వామిని దర్శించుకున్నారు.

ఆలమూరు మండలం మడికి అభయ ఆంజనేయ స్వామి అంతర్రాష్ట్ర కూరగాయల మార్కెట్ కమిటీ చేస్తున్న అన్నదాన సేవలు అభినందనీయమని కొత్తపేట ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి తదితరులు అన్నారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మార్కెట్ ప్రాంగణంలో సుమారు 10 వేల మందికి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం గర్వం చదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో అంతర్రాష్ట్ర కూరగాయల మార్కెట్ కమిటీ చైర్మన్ పాలూరి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** మండలంలోని గొల్లవిల్లి భీమేశ్వర ఆలయంలో శివరాత్రి సందర్భంగా ఉప్పలగుప్తంకు చెందిన వార్షిక అన్నదాత పోలిశెట్టి భాస్కరరావు తన తండ్రి వెంకటకృష్ణారావు జ్ఞాపకార్థం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. 51 సంవత్సరాలుగా భాస్క రరావు శివరాత్రి రోజున వేలాది మందికి అన్నదాన కార్య క్రమం నిర్వహిస్తూ వస్తున్నారు. భాస్కరరావు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. అన్నదాన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

సామర్లకోటలో...

ద్రాక్షారామంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఇఒ

కోటిపల్లి ఛాయా సోమేశ్వర స్వామి వారి ఆలయం వద్ద యాత్రికుల రద్దీ

యానాం వార్తలు

క్యాండిల్ ర్యాలీ చేస్తున్న నాయకులు

పుదుచ్చేరి ఘటనలో నిందితులను శిక్షించాలి

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి సోలైనగర్‌లో బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని యానాం యువత, సిఐటియు, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ పాత బస్టాండ్ వద్ద నిరసన తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవివి.సత్యనారాయణ, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్, దయ, మన్నే కిరణ్ తదితరులు మాట్లాడారు. మహిళలపై అత్యాచారాలను నివారించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు. మద్యం, గంజాయి వంటి మాదకద్రవ్యాలు ఏరులై పారుతున్నాయన్నారు. ఇటువంటి సంఘటన మళ్లీ జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రధాన రహదారుల్లో సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని, బాలిక కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలన్నాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాడి వెంకట్, లంక వినయ్ కొప్పిశెట్టి వాసు, సిఐటియు కన్వీనర్ సత్యనారాయణ, ఇళ్ల శ్రీనివాస్, జి.నాగేశ్వరావు, మహేష్, రమేష్, దిలీప్ పాల్గొన్నారు.

అతిథులను సత్కరిస్తున్న పాలిటెక్నిక్ స్టాఫ్

ఘనంగా మహిళా దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

యానాం లోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ చంద్రసాగరన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళలు చైతన్యవంతంగా వ్యహరించాలని కోరారు. ఈ సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహించే ఎన్ఎస్ఎస్ క్యాంపును ప్రారంభించారు. ఈ క్యాంపులో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ సుధాకర్, ఆఫీసర్ జయవీరన్ పాల్గొన్నారు.

పత్రాలు అందిస్తున్న ఎంఎల్ఎ అశోక్

ఎస్‌సిలకు వ్యాపార రుణాల మంజూరు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ఆది ద్రావిడ, షెడ్యూల్డ్ ట్రైబ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా షెడ్యూల్డ్ కులాల వారికి జీవన ఉపాధి కల్పించాలానే సంకల్పంతో చిన్న వ్యాపారాలు పెట్టుకునేందుకు వ్యాపార రుణాలు మంజూరు చేసినట్లు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం తన కార్యాలయంలో 15 మంది లబ్ధిదారులకు వ్యాపార రుణ పత్రాలు అందించారు. ఐదుగురికి ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున, మిగతా పదిమందికి రూ.50 వేల చొప్పున మంజూరు చేసినట్లు తెలిపారు.

మహిళల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి

ప్రజాశక్తి - యానాం

దేశంలో మహిళల అభ్యున్నతికి రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ కృషి చేశారని, మహిళల హక్కుల కోసం మంత్రి పదవికి రాజీనామా చేసిన మహనీయుడు అని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కొనియాడారు. శుక్రవారం పుదుచ్చేరి స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలకు ఎంఎల్ఎ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ రాజ్యాంగంలో ఎన్నో హక్కులు కల్పించారన్నారు. కానీ నేడు మహిళలకి ఎక్కడా రక్షణ లేకపోవడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ఇటీవల పుదుచ్చేరిలో జరిగిన ఘటన తనను ఎంతగానో బాధించిందని ఆయన అన్నారు. నేటి సమాజంలో మహిళలు చైతన్యవంతంగా వ్యవహరించవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం అంగన్వాడీ టీచర్ చింతా మంగాయమ్మను ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సన్మానించారు. ప్రాంతీయ పరిపాలన అధికారి ఆర్ మునిస్వామి, ఎస్‌పి రాజశేఖరన్, మున్సిపాలిటీ ఇన్‌ఛార్జి కమిషనర్ ఖండవల్లి రామకష్ణ, డాక్టర్ మీనాక్షి, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రెయ్యా శ్రీనివాస్, ఎస్క్మి మురుగన్ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ పెద్దాపురం సివిలు జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు
E.A.No. 127 of 2018 in E.P.No.24 of 2018 in O.S.No. 94 of 2011
Between:
పరకాల శ్రీరామ్ ....డిక్రీ హెూల్డర్
And
1.పాము సుహాసిని
2.పాము చైతన్య దీపిక ...జడ్జిమెంట్ డెబిటర్స్
(2nd జడ్జిమెంట్ డెబిటర్ మైనర్ 1stజడ్జిమెంట్ డెబిటర్ తల్లి గార్డియను)
To,
1. పాము సుహాసిని W/o లేట్ దివాకర్, వయస్సు 32, చర్చి స్ట్రీట్, తాడేపల్లిగూడెం, తాడేపల్లిగూడెం J.C.J., ప.గో.జిల్లా,
2. పాము చైతన్య దీపిక D/o లేట్ దివాకర్, వయస్సు 32, చర్చి స్ట్రీట్, తాడేపల్లిగూడెం, తాడేపల్లిగూడెం J.C.J., ప.గో.జిల్లా,
పై నంబరు/పిటిషన్ నందు మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టున ది:11-03-2024 తేదీన వాయిదా అయి వున్నది ఆ రోజున ఉదయం 10-30 గంటలనుండి మీరు స్వయంగా కానీ మీ న్యాయవాదితోగాని శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయి మీ వాదనను తెలుపవలెను లేని యెడల మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్పు చెబుదురు.
శ్రీ కోర్ట్ వారి ఆర్డర్ ప్రకారం
M.K. మొహియుద్దీన్,
అడ్వకేట్ పెద్దాపురం.
పెద్దాపురం,
27-02-2024.

IN THE COURT OF I ADDL. SENIOR CIVIL JUDGE: KAKINADA
I.P.NO.1 / 2024
Between:
Alugolu Srinivas, S/o. Venkatacharyulu, aged 45 years, R/o. Flat No.G-6, Block No.11, Rajeev Gruhakalpa Apartments, Dairy Farm Centre, Kakinada, Kakinada Urban Mandal, Kakinada District. ...Petitioner
And
Nallamilli Venkata Reddy & 2 others ...Respondents
To Respondents:
1) Nallamilli Venkata Reddy, S/o. Sura Reddy, aged 49 yrs., Cultivation, R/o. D.No. 16-16-A4, Seven Hills Road, Sambamurthy Nagar, Kakinada, Kakinada Urban Mandal, Kakinada District.
2) Banala Satyavathi, W/o. Narayana Murthy, aged 48 yrs., R/o. D.No.GF-6, Block No.11, Rajeev Gruhakalpa Apartments, Dairy Farm Centre, Kakinada, Kakinada Urban Mandal, Kakinada District.
3) Alugolu Veerababu, S/o. Soma Shakara Acharyulu, aged 48 yrs., R/o. D.No.16-42-43/3, Ayodhya Nagar, Road No.2, Kakinada, Kakinada Urban Mandal, Kakinada District.
పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పై కోర్టువారి ఎదుట పిటిషన్ దాఖలు చేసి యున్నారు. కావున సదరు పిటిషన్‌లో చూపించిన రెస్పాండెంట్స్ మరియు ఇతర బాకీదారులు ఎవరైనా ఉన్నచో పై శ్రీ కోర్టువారి ఎదుట ది.11-03-2024 తేదీన ఉదయం 10.30 ని॥లకు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియపరచుకొనవలెను.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
T.MUSALAYYA (Mukesh)
Advocate
Gandhi Nagar, Kakinada, Cell: 9951322826